FRIDAY 18 JULY 2025 | THE HANS INDIA | HYDERABAD

# Counselling schedule released for TG B Arch admissions 2025-26

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana Council of Higher Education (TGCHE) has formally announced the TG B.Arch Admissions 2025–26 counselling schedule, following a committee meeting held under the chairmanship of Prof. V. Balakista Reddy.

Senior officials, including Vice Chairpersons Prof. E. Purushotham and Prof. S.K. Mahmood, Secretary Prof. Sri Ram Venkatesh, and Convener Prof. S. Kumar, were present at the meeting.



The notification for the B.Arch counselling process will be issued on July 21, with online registrations and certificate uploads scheduled from July 23 to July 31. Physical certificate verification for special categories such as NCC, CAP, PH, and Sports will be conducted on August 4.

Admissions will be conducted for 508 Convener quota seats across one campus college and eight affiliated institutions. Further details and updates will be available on the official website https://barchadm.tgche.ac.in starting July 21.

The TGCHE said transparency and timely coordination are needed to ensure smooth admission proceedings for aspiring architecture students across Telangana.

ఈనాడు శుక్రవారం జులై 18, 2025

# బీ కేటగిరీ సీట్ల భర్తీకి రేపు నోటిఫికేషన్

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలలు బీ కేటగిరీ (యాజమాన్య కోటా) సీట్లను భర్తీ చేసుకునేందుకు ఈ నెల 19వ తేదీ నుంచి ప్రక్రియ ప్రారంభం కానుంది. ఆ రోజు ఆయా కళాశాలలు నోటిఫికేషన్ జారీ చేస్తాయి. ఈ సీట్లకు సంబంధించి ప్రవేశాలను ఆగస్టు 10 నాటికి పూర్తిచేయాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి పేర్కొంది. ఈ మేరకు ఛైర్మన్ ఆచార్య బి.బాలకిష్టారెడ్డి గురువారం షెడ్యూల్‌ను విడుదల చేశారు. కన్వీనర్ కోటా కింద 70% సీట్లను ప్రభుత్వం కౌన్సెలింగ్ ద్వారా భర్తీచేస్తున్న సంగతి తెలిసిందే. మిగిలిన 30 శాతాన్ని బీ కేటగిరీగా పిలుస్తారు. నిబంధనల ప్రకారం ఆ సీట్లను కూడా కన్వీనర్ కోటా ఫీజుతోనే మెరిట్ ఆధారంగా ఇవ్వాల్సి ఉండగా.. అధిక శాతం కళాశాలలు రూ.6 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు డొనేషన్ల పేరిట తీసుకొని సీట్లు విక్రయిస్తున్నాయన్న ఆరోపణలున్నాయి. కొన్ని కళాశాలలు 30 శాతంలో సగం సీట్లను ఎన్ఆర్ఐ/ఎన్ఆర్ఐ ప్రాయోజిత అభ్యర్థులకు కేటాయిస్తాయి. ఆ సీట్లకు గరిష్ఠంగా 5 వేల అమెరికన్ డాలర్లకు సమానంగా ఫీజు తీసుకోవచ్చు. అయితే డిమాండ్ లేకపోవడంతో సీఎస్ఈ, సంబంధిత బ్రాంచీలకు తప్ప మిగిలినవాటికి ఫీజులు సగానికిపైగా తగ్గిస్తున్నాయి.

### ఈసారి ముందుగా అనుమతి..

గత ఏడాది జులై 31న నోటిఫికేషన్ జారీకి విద్యామండలి అనుమతి ఇవ్వగా.. ఈసారి 12 రోజులు ముందుగా అనుమతి ఇచ్చినట్లు ఛైర్మన్ పేర్కొన్నారు. ప్రవేశాలు ఆలస్యమైతే విద్యార్థులు ఇతర రాష్ట్రాల్లోను.. రాష్ట్రంలోని ప్రైవేటు, డీమ్డ్ వర్సిటీల్లోను చేరే అవకాశం ఉందని పేర్కొన్నారు. దానికితోడు కన్వీనర్ కోటాలో సీటు దక్కి.. ఫీజు చెల్లించిన తర్వాత బీ కేటగిరీలో చేరాలంటే కన్వీనర్ కోటాలో చెల్లించిన ఫీజు వెంటనే వాపస్ రాకపోవడం వల్ల విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బందిపడుతున్నారని విద్యామండలి వర్గాలు చెబుతున్నాయి. అందుకే ఈసారి ముందుగా నోటిఫికేషన్ జారీకి అనుమతి ఇచ్చినట్లు పేర్కొంటున్నాయి. రాష్ట్రంలో గత ఏడాది సుమారు 28 వేల మంది బీ కేటగిరీ ప్రవేశాలు పొందారు.

# అనుబంధ గుర్తింపు లేకుండా ఇంజినీరింగ్ కౌన్సెలింగ్!

- గోప్యంగా నిజనిర్ధారణ కమిటీ నివేదిక
- పరిశీలన కొనసాగుతోందన్న అధికారులు

ఈనాడు, హైదరాబాద్, కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ కళాశాలలకు అనుబంధ గుర్తింపు లేకుండానే అధికారులు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిజనిర్ధారణ కమిటీ సభ్యులు ఇచ్చిన నివేదికను జేఎన్‌టీయూ అధికారులు గోప్యంగా ఉంచడంతో అనుమానాలు వస్తున్నాయని తెలంగాణ స్కూల్స్, టెక్నికల్



కాలేజీ ఎంప్లాయిస్ అసోసియేషన్(టీఎస్‌టీసీఈఏ) తెలిపింది. టీఎస్‌టీసీఈఏ ప్రతినిధులు సమాచార హక్కు చట్టం కింద వివరాలు కోరగా.. జేఎన్‌టీయూ అధికారులు.. ఇంకా పరిశీలన కొనసాగుతోందంటూ సమాధానం ఇచ్చారు. ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న కళాశాలల జాబితాను ఇవ్వకుండా కౌన్సెలింగ్ జాబితాలో చేర్చడం సమంజసం కాదని గురువారం టీఎస్‌టీసీఈఏ అధ్యక్షుడు సంతోష్‌కుమార్ అన్నారు. రెండునెలల క్రితం తాము అధికారులను సంప్రదించగా.. 14 రోజుల క్రితం సమాధానం ఇచ్చారన్నారు. ఈ అంశంపై ప్రభుత్వం విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

### సభ్యుల పేర్లు.. కళాశాలల వివరాలు లేవు

ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలకు అఖిల భారత సాంకేతిక విద్యామండలి గుర్తింపుతో పాటు జేఎన్‌టీయూ అనుబంధ గుర్తింపు తప్పనిసరి.. ఇందుకు ఏటా జనవరి నుంచి మార్చి వరకు నిజనిర్ధారణ కమిటీ సభ్యులు కళాశాలలకు వెళ్లి తనిఖీలు నిర్వహించి నివేదికను జేఎన్‌టీయూ ఉన్నతాధికారులకు సమర్పిస్తారు. ఈ సారి కూడా తనిఖీలు పూర్తిచేశారు. కొన్ని కళాశాలలపై కొందరు సభ్యులు ఉదారంగా వ్యవహరించారని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో టీఎస్‌టీసీఈఏ ప్రతినిధులు 2025, మే 31న సమాచార హక్కు చట్టం కింద జేఎన్‌టీయూ రిజిస్ట్రార్‌ను వివరాలు కోరారు.

- నిజనిర్ధారణ కమిటీ నివేదిక, అనుబంధ గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్న కళాశాలల జాబితాను సహ చట్టం కింద కోరిన వారికి వివరాలు ఇవ్వాలంటూ జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ జూన్ 11న డైరెక్టర్ ఆఫ్ అఫ్లియేషన్, అకడమిక్ ఆడిట్‌కు లేఖ రాశారు. గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని అందుకే నిజనిర్ధారణ కమిటీ సభ్యుల పేర్లు వెల్లడించలేమంటూ జులై 3న సమాధానం ఇచ్చారు.
- ఈ నెల 6న వెబ్ ఆప్షన్లలో ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల జాబితాను కౌన్సెలింగ్ అధికారులు ఏ ప్రాతిపదికన ఉంచారో బహిర్గతం చేయాలని సహ చట్టం కింద దరఖాస్తు చేసుకున్న డా.ఎం.ఉపేందర్ కుమార్ కౌన్సెలింగ్ అధికారులను ప్రశ్నిస్తున్నారు.

ప్రభాత
వెలుగు
శుక్రవారం | హైదరాబాద్
18.07.2025
www.v6velugu.com

## ఇంజినీరింగ్ బీ కేటగిరి సీట్లకు

# రేపటి నుంచి దరఖాస్తులు

- వచ్చే నెల 10 వరకు అప్లికేషన్ల స్వీకరణ
- షెడ్యూల్ విడుదల చేసిన హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్
- అందుబాటులో 33 వేల సీట్లు

**హైదరాబాద్, వెలుగు:** ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి 'బీ' కేటగిరీ సీట్ల భర్తీకి రాష్ట్ర హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ (టీజీసీహెచ్ఈ) షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 19న అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది. గురువారం టీజీసీహెచ్ఈ ఆఫీసులో కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అధ్యక్షతన అధికారులు సమావేశమయ్యారు. అనంతరం షెడ్యూల్ రిలీజ్ చేశారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 19 నుంచి ఆగస్టు 10 వరకూ ప్రైవేటు కాలేజీల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆగస్టు14 నుంచి క్లాసులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఏఐసీటీఈ గైడ్‌లైన్స్‌కు అనుగుణంగా ఎప్‌సెట్ -2025, జోసా, సీఎస్ఏబీ తదితర అడ్మిషన్ కౌన్సెలింగ్‌ను సమన్వయం చేసుకుంటూ ఎప్ సెట్ బీ కేటగిరి సీట్ల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అడ్మిషన్లకు సంబంధించిన పూర్తి వివరాల కోసం www.tgche.ac.in వెబ్‌సైట్‌ను చూడాలని సూచించారు. కాగా.. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు కాలేజీల్లో మేనేజ్ మెంట్ కోటాలో భారీగా సీట్లు అందుబాటులో ఉన్నాయి. 'బీ' కేటగిరిలో సుమారు 33వేల వరకూ సీట్లు ఉన్నాయని అధికారులు చెప్తున్నారు. అయితే, ఇప్పటికే ప్రైవేటు కాలేజీల్లో సీట్ల అమ్మకాలు ప్రారంభించారు. ఏ నిబంధనలతో సంబంధం లేకుండానే డబ్బులు ఎవరు ఎక్కువ ఇస్తే, వారికే సీట్లు ఇస్తున్నారు. నిరుడు బీ కేటగిరి కింద 27,936 సీట్లు భర్తీ అయ్యాయి.

**15 శాతం సీట్లు ఎన్ఆర్ఐ కోటాలో**

ప్రతి కోర్సులో మంజూరైన సీట్ల సంఖ్యలో 15 శాతం మించకుండా ఎన్ఆర్ఐ కోటాలో భర్తీ చేసుకునే అవకాశం ఉంటుంది. క్వాలిఫైయింగ్ ఎగ్జామ్‌లో గ్రూప్ సబ్జెక్టుల్లో కనీసం 50 శాతం మార్కులతో, లేదా 50 శాతం మొత్తం మార్కులతో పాసైన వారికి ఎన్ఆర్ఐ/ఎన్ఆర్ఐ స్పాన్సర్డ్ అభ్యర్థులను చేర్చుకోవచ్చు. ఎన్ఆర్ఐ కోటాలో ఖాళీగా ఉన్న సీట్లు ఏవైనా ఉంటే, వాటిని జేఈఈ (మెయిన్స్) లో ఆల్ ఇండియా ర్యాంకు సాధించిన అభ్యర్థులతో నింపుకోవచ్చు. ఇంకా మిగిలితే ఎప్‌సెట్ మెరిట్ ఆధారంగా సీట్లు భర్తీ చేసుకోవాలి.

**ఇవీ నిబంధనలు..**

ప్రతి కాలేజీ కనీసం మూడు పేపర్లలో 'బీ' కేటగిరి సీట్ల అడ్మిషన్ నోటిఫికేషన్ రిలీజ్ చేయాలి. దీంట్లో బ్రాంచుల వారీగా మేనేజ్ మెంట్, ఎన్ఆర్ఐ సీట్లు, దరఖాస్తు ఫార్మాట్, చెల్లించాల్సిన ఫీజు, ట్యూషన్ ఫీజు వివరాలను పెట్టాలి. దరఖాస్తుల తేదీలు, వాటిని ఎక్కడ ఇవ్వాలనే వివరాలు కూడా నోటిఫికేషన్‌లో పొందుపర్చాలి.

శుక్రవారం 18 జులై 2025



నవతెలంగాణ

# ఇంజినీరింగ్ బీ కేటగిరీ సీట్ల భర్తీకి నోటిఫికేషన్

## రేపటినుంచి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

- ఆగస్టు 10 నాటికి సీట్ల భర్తీ ప్రక్రియ పూర్తి చేయాలి
- ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీలు మీడియాలో ప్రకటనలివ్వాలి
- మెరిట్ ప్రకారమే అభ్యర్థులకు సీట్లివ్వాలి: మార్గదర్శకాలు విడుదల చేసిన ఉన్నత విద్యామండలి




**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలో 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రయివేటు (మైనార్టీ, నాన్‌మైనార్టీ) ఇంజినీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో బీ కేటగిరీలోని సీట్ల భర్తీకి శనివారం నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ గురువారం మార్గదర్శకాలను విడుదల చేశారు. శనివారం నుంచి ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో నేరుగా దరఖాస్తుల సమర్పణ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. వచ్చేనెల బీ కేటగిరీ సీట్ల భర్తీ ప్రక్రియను పూర్తి చేయాలని కాలేజీ యాజమాన్యాలను ఆదేశించారు. మూడు దినపత్రికల్లో (ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ) ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాలు బీ కేటగిరీ సీట్ల భర్తీకి సంబంధించి ప్రత్యేకంగా నోటిఫికేషన్ ఇవ్వాలని సూచించారు. వచ్చిన దరఖాస్తుల వివరాలను ప్రతిరోజూ కాలేజీలోని నోటీసు బోర్డులో, వెబ్‌సైట్‌లో ప్రదర్శించాలని తెలిపారు. ఇంటర్మీడియెట్‌లో 45 శాతం (రిజర్వుడు కేటగిరీ వారికి 40 శాతం) మార్కులొచ్చిన విద్యార్థులు దరఖాస్తు చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. రాష్ట్రంలోని ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో 70 శాతం సీట్లు కన్వీనర్ కోటాలో, 30 శాతం సీట్లు బీ కేటగిరీలో భర్తీ అవుతాయని వివరించారు. ఇందులో నాన్ రెసిడెంట్ ఇండియన్ (ఎన్‌ఆర్‌ఐ) కోటా కింద 15 శాతం, యాజమాన్య (మేనేజ్‌మెంట్) కోటా కింద 15 శాతం సీట్లు భర్తీ చేయాలని పేర్కొన్నారు. బీ కేటగిరీలోని సీట్ల వివరాలను బ్రాంచ్‌ల వారీగా ప్రకటించాలని ఆదేశించారు. జేఈఈ మెయిన్స్, ఎప్‌సెట్ ర్యాంకుల ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేయాలని వివరించారు. ఇంకా సీట్లు మిగిలితే ఇంటర్‌లో మార్కుల ఆధారంగా సీట్లివ్వాలని తెలిపారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి మెరిట్ ప్రకారమే సీట్లు భర్తీ చేయాలని కోరారు. బ్రాంచ్ వారీగా మెరిట్ జాబితాను ప్రకటించాలని సూచించారు. వచ్చేనెల పదో తేదీ నాటికి బీ కేటగిరీ సీట్ల భర్తీ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. అదేనెల 28 నాటికి భర్తీ చేసిన సీట్ల వివరాలను ఉన్నత విద్యామండలికి సమర్పించాలని సూచించారు.

**ప్రముఖ ప్రయివేటు కాలేజీల్లో సీట్లు రిజర్వు**

ఇప్పటికే కొన్ని ప్రముఖ ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాలు సీట్లను రిజర్వు చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. యాజమాన్యాలతో వేలాది మంది విద్యార్థులు సంప్రదించి సీట్లను ముందే పొందినట్టు తెలుస్తున్నది. ముఖ్యంగా డిమాండ్ ఉన్న కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) అనుబంధ బ్రాంచీల్లో ఎక్కువ మంది విద్యార్థులు సీట్లు రిజర్వు చేసుకున్నట్టు సమాచారం. నోటిఫికేషన్ విడుదలయ్యాక పద్ధతి ప్రకారం ఆ విద్యార్థులు దరఖాస్తు చేసినట్టు కాలేజీ యాజమాన్యాలు ప్రకటిస్తాయని విద్యావేత్తలు చెప్తున్నారు. యాజమాన్య కోటాకు సంబంధించి కాలేజీని బట్టి సీఎస్ఈ సీటు రూ.పది లక్షల నుంచి రూ.24 లక్షల వరకు డొనేషన్ వసూలు చేస్తున్నట్టు తెలుస్తున్నది. ఇందుకు సంబంధించి ఇప్పటికే కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థులు, తల్లిదండ్రుల మధ్య బేరసారాలు పూర్తయినట్టు సమాచారం. సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్, డేటాసైన్స్, సైబర్ సెక్యూరిటీ, సీఎస్ఈ ఐవోటీ, ఐటీ వంటి కోర్సులకు భారీగా డిమాండ్ ఉన్నది. ఈ కోర్సుల్లో చేరేందుకు ఎక్కువ మంది విద్యార్థులు ఆసక్తిని కనబరుస్తున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని కాలేజీ యాజమాన్యాలు అందినకాడికి దండుకుంటున్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఉన్న బలహీనతను క్యాష్ చేసుకుంటున్నాయి. ఉన్నత విద్యామండలి మార్గదర్శకాలను బట్టి పత్రికల్లో నోటిఫికేషన్లు ఇవ్వడం, విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించినట్టు చేయడం నామమాత్రమేనని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

వార్త, హైదరాబాద్, శుక్రవారం 18, జూలై 2025

# నేడు ఎప్‌సెట్-2025 మొదటి విడత సీట్ల కేటాయింపు

## మాక్ సీట్ అలకేషన్‌లో 77,154 మందికి కేటాయింపు

## అనంతరం వెబ్‌ఆప్షన్లలో 44,553 మార్పు

## 95,256 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు

## 94,354 మంది వెబ్‌ఆప్షన్లు

**హైదరాబాద్, జూలై 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభు త్వ, ప్రైవేటు ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో ఇంజనీరింగ్‌తోపాటు అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్ సెట్-2025 కౌన్సెలింగ్‌లో భాగంగా మొదటిసారి విడత సీట్ల కేటాయింపు నేడు(శుక్రవారం) చేయనున్నారు. ఇందుకు సంబంధించి మొదటిసారిగా ఎప్ సెట్ అధికారులు మాక్ సీట్ అలకేషన్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా మాక్ సీట్ అలకేషన్‌ను ఈ నెల 12న. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 77,154 మందికి సీట్ల కేటాయింపు చేశారు. మాక్ సీట్ అలకేషన్‌లో సీటు పొందిన వారు తమ వెబ్‌ఆప్షన్లను మార్చుకోవడానికి ఈ నెల 15 వరకు అవకాశం కల్పించారు. మాక్‌సీట్ అలకేషన్‌లో భాగంగా సీటు పొందిన వారిలో 44,553 మంది తమ వెబ్ ఆప్షన్లలో మార్పులు చేసుకున్నారు. ఎప్ సెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ఈ నెల 6 నుంచి 10 వరకు కొనసాగింది. రాష్ట్ర వ్యాప్తంగా 94,354 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. ఈ నెల 8తో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ముగియగా.. సర్టిఫికెట్ వెరిఫికేషన్ గడువు ముగిసే నాటికి 95,256 మంది హాజరయ్యారు. గడువు ముగిసే లోపుగా 97,533 మంది స్లాట్ బుక్ చేసుకున్నారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన 94,354 మంది 59,31,279 వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. రాష్ట్రంలో 83,054 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా వాటిలో మాక్ సీట్ అలకేషన్‌లో భాగంగా 77,154 సీట్లను కేటాయించారు. మరో 5900 సీట్లు ఖాళీగా ఉన్నాయి. సీట్ల కేటాయింపులో ఒక గవర్న మెంట్ కాలేజీలో 195 సీట్లు ఉండగా.. 119 సీట్లను (61.03శాతం) కేటాయించారు. 20 యూనివర్సిటీ కాలేజీల్లో 6108 సీట్లు అందుబాటులో ఉండగా వాటిలో 5163 సీట్లను(84.53శాతం) కేటాయించారు. 2 ప్రైవేటు యూనివర్సిటీల్లో 1367 సీట్లు ఉంటే వాటిలో 1357 సీట్లను(99.26శాతం) కేటాయించారు. 149 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 75,384 సీట్లు అందుబాటులో ఉండగా70,515 సీట్లను(93.54శాతం) కేటాయించారు. మొత్తం 172 కాలేజీల్లో 83,054 సీట్లు అందుబాటులో ఉంటే వాటిలో 77,154 సీట్లు(92.89 శాతం) కేటాయించారు. మరో 5900 సీట్లు ఖాళీగా ఉన్నాయి. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 16,905 మందికి సీట్లు కేటాయించ లేదని అధికారులు ప్రకటిం చారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో 6021 మందికి సీట్లను కేటాయించారు. నేడు మొదటి విడత సీట్ల కేటాయింపు చేయనున్నారు. మొదటి విడతలో సీటు పొందిన విద్యా ర్థులు ఈనెల 18 నుంచి 22 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుం దని.. ఇప్పటికే అధికారులు ప్రకటించిన కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

# రేపటి నుంచి ఇంజినీరింగ్ బి-కేటగిరీ సీట్ల కౌన్సెలింగ్

**హైదరాబాద్, జూలై 17, ప్రభాతవార్త:** తెలంగాణ ఉన్నత విద్యామండలి 2025-26 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని ప్రైవేట్ ఇంజనీరింగ్ కళా శాలలకు బి కేటగిరీ సీట్ల అడ్మిషన్లకి షెడ్యూల్‌ను ప్రకటించింది. బి కేటగిరీ సీట్ల భర్తీ కోసం ఈ నెల 19న నుంచి ప్రైవేటు కాలేజీలు షెడ్యూల్‌ను జారీ చేసుకోవచ్చని ప్రకటించింది. ఆగుస్టు 10లోపుగా అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ షెడ్యూల్‌ను జారీ చేశారు. బి కేటగిరీ మార్గదర్శకాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం ఉన్నత విద్యా మండలి వెబ్‌సైట్‌లో ఉంచబడిందని తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా, జాతీయ, రాష్ట్ర స్థాయి కౌన్సెలింగ్ షెడ్యూల్‌కి అనుగుణంగా బి కెటగిరీ స్టీల షెడ్యూల్‌ను కొనసాగించాలని సూచించారు. జోసా ప్రత్యేక రౌండ్లతో సహా బి కేటగిరీ సీట్లకు అడ్మిషన్ ప్రక్రియ జూలై 19, 2025న ప్రారంభమై ఆగస్టు 10, 2025 నాటికి ముగుస్తుందని ప్రకటించారు.

# ముగిసిన కామన్ పిజి ఎంట్రన్స్ పరీక్షల దరఖాస్తు గడువు

## అపరాధ రుసుంతో 28వ తేదీ వరకు అవకాశం

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లోని పిజి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే తెలంగాణ కామన్ పిజి ఎంట్రన్స్ టెస్ట్(టిజిసిపిజిఈటి)-2025 పరీక్షల దరఖాస్తు గడువు గురువారం(జులై 17)తో ముగిసింది. ఇప్పటి వరకు 56 వేల దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. అపరాధ రుసుం లేకుండా గురువారంతో దరఖాస్తు గడువు ముగిసినప్పటికీ.. అపరాధ రుసుంతో ఈ నెల 28 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది. కామన్ పిజి ఎంట్రన్స్ పరీక్షలను ఆగస్టు 4 నుంచి 11 వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి సబ్జెక్టు వారీ పరీక్షల షెడ్యూల్‌ను ఇప్పటికే అధికారులు వెల్లడించారు. జూన్ 18 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించడం ప్రారంభించగా.. గురువారం వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించారు. రూ. 500 అపరాధ రుసుంతో జులై 24 వరకు, రూ. 2000తో జులై 28 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. పరీక్షలను ఆగస్టు 4 నుంచి 11 వరకు నిర్వహించనున్నట్టు ఈ నెల 14న రోజువారీ షెడ్యూల్‌ను సైతం జారీ చేశారు. ప్రతిరోజూ మూడు సెషన్‌లలో పరీక్షలను నిర్వహించనున్నారు.

మన తెలంగాణ
శుక్రవారం 18, జులై 2025

# 19న ఇంజినీరింగ్ బి కేటగిరి సీట్ల భర్తీకి నోటిఫికేషన్

## షెడ్యూల్ విడుదల చేసిన ఉన్నత విద్యామండలి

**మనతెలంగాణ/హైదరాబాద్ :** రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో 2025–26 విద్యా సంవత్సరానికిగాను యాజమాన్య కోటా సీట్ల భర్తీకిగాను ఉన్నత విద్యామండలి షెడ్యూల్ ప్రకటించింది. ఈ సీట్ల భర్తీకి ఈ నెల 19వ తేదీన కాలేజీ యాజమాన్యాలు నోటిఫికేషన్ విడుదల చేయనున్నాయి. ఆగస్టు 10 వరకు విద్యార్థులు బి కేటగిరీ సీట్ల భర్తీకి చేసుకునేందుకు అవకాశం కల్పించారు. దీని ద్వారా రాష్ట్రంలోని ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల్లో మేనేజ్ మెంట్ కోటాలో ఉంటే 30 శాతం సీట్లను భర్తీ చేస్తారు. యాజమాన్య కోటా సీట్లు భర్తీ చేసేందుకు ఉన్నత విద్యామండలి మార్గదర్శకాలు జారీ చేసింది.

## నేడు తొలి విడత సీట్ల కేటాయింపు

ఎప్‌సెట్ ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో భాగంగా శుక్రవారం(జులై 18) బి.టెక్ తొలి విడత సీట్లు కేటాయింపు జరుగనుంది. సీట్ల భర్తీ ప్రక్రియపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ఈసారి జెఇఇ అడ్వాన్స్‌డ్ తరహాలో మాక్ కౌన్సెలింగ్ నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే మాక్ కౌన్సెలింగ్‌లో సీట్ల కేటాయింపుతో సంతృప్తి చెందని 44553 మంది విద్యార్థులు మళ్లీ తమ వెబ్ ఆప్షన్లను మార్చుకున్నారు. రాష్ట్రంలో ప్రస్తుత విద్యా సంవత్సరం కన్వీనర్ కోటా కింద 172 కాలేజీల్లో మొత్తం 83054 సీట్లు అందుబాటులో ఉన్నాయి. కాగా, మాక్ సీట్ల కేటాయింపులో 77154 సీట్ల కేటాయింపు జరిగింది.